RNI NO: TELTEL/2023/88524

మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక....

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

మెదక్ టుడే RNI NO: TELTEL/2023/88524 తెలుగు దిన పత్రిక....

Call us now! 9494117870

29 ఏప్రిల్ 2026 మెదక్ పేజీలు : 4 వెల రూ : 2 ఎడిటర్ సిహెచ్ శివకుమార్ సంపుటి 02 సంచిక 127-

### బాల్యవివాహం బతుకు ఆగం

## బాల్య వివాహాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి అదనపు కలెక్టర్ నగేష్

మెదక్,ఏప్రిల్,28,మెదక్ టుడే న్యూస్:ప్రతినిధి,ప్రజాపాలన-99రోజుల ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మహిళా,శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహం బతుకు ఆగం అనే నినాదంతో రాందాస్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాన్ని



ఆపి ఆరోగ్యకరమైన, విద్యావంతమైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అనేక చట్టాలు హక్కులు తీసుకువచ్చిందని వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు..బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,డీఎఫ్.ఓ జోజి, జిల్లా



రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ విజయ, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ఇతర శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం

### ఘనంగా రంగంపేట రంగనాయక స్వామి కళ్యాణం

మెదక్,ఏప్రిల్,28,కొల్చారం,మెదక్ టుడే న్యూస్:మండలంలోని





రంగంపేట గ్రామంలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాయక స్వామి పంచాహ్నిక కళ్యాణ, రథోత్సవ వేడుకలు గత మూడు రోజుల నుంచి వైభవంగా కొనసాగుతూ వస్తున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా మూడవరోజు మంగళవారం స్వామి వారి కళ్యాణం కమనీయంగా సాగింది. ఆలయ మంటపంలో రంగనాయక స్వామి,లక్ష్మీదేవి,భూదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు.తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వేద పండితులు విచ్చేసి కళ్యాణ వేడుకలను వేదమంత్రోచ్చరణల మధ్య,భక్తుల గోవింద నామాలతో వేడుకలు నిర్వహించారు.అనంతరం అమ్మవార్లకి స్వామివారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.రాత్రి స్వామివారికి భక్తులు హనుమంత వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగె స్వర్ణలత విజయ్ కుమార్,ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు బండి పోచయ్య, బొద్దుల వెంకటనారాయణ, భక్తులు కామిని శ్రీనివాస్ ,కామిని ప్రభాకర్, బొద్దుల రమేష్ బాబు, ఊరడి విజయ్ ప్రకాష్, బొగ్గుల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డిగూడలో రూ.82 లక్షల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అభినందనలు

(స్పెషల్ కరస్పాండెంట్)షాద్ నగర్/కేశంపేట, ఏప్రిల్,28,మెదక్ టుడే న్యూస్:కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని అవాజీమియా పడకల్ గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఘనంగా శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, స్థానిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈసందర్భంగా కీ.శే. తాండ్ర వీరేందర్ రెడ్డి చిరకాల కోరిక నెరవేర్చినందుకు మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



### టీనేజ్ దశ కీలకం భద్రతపై అవగాహన అవసరం

## చిన్నారులు, యువతకు చైల్డ్ సేఫ్టీపై ప్రత్యేక కార్యక్రమం

(స్పెషల్ కరస్పాండెంట్)షాద్ నగర్,ఏప్రిల్,28,మెదక్ టుడే న్యూస్:పిల్లలు చిన్న వయస్సు నుంచి టీనేజ్ దశ వరకు



సురక్షితంగా ఎదగడం కోసం తల్లిదండ్రులు, సమాజం కలిసి బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో చైల్డ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టీనేజ్ వయస్సులో ఎదురయ్యే సమస్యలు, ముఖ్యంగా అకాల గర్భధారణ, ఎల్లోప్మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. యువత జాగ్రత్తగా ప్రవర్తించాల్సిన అవసరాన్ని వివరించారు.మాట్లాడిన చైర్మన్ బస్వం, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో కూడా ప్రజల కోసం మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. టీనేజ్ దశలో బాలబాలికలు తమ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈసందర్భంగా బాల్య వివాహాల నివారణపై చైతన్యాన్ని పెంచేందుకు పోస్టర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు విడుదల చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది సూపర్వైజర్లు విజయలక్ష్మి, సంధ్యారాణి, వెంకటమ్మ, షీ టీం సిబ్బంది సురేష్, విజయ్, కౌన్సిలర్లు శ్రావణి,మురళీ మనోహర్ అప్పి, పెంటయ్య, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, అనిత, చందులాల్, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వాల్య తండాలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటన: రోడ్డు పనులకు శంకుస్థాపన

### తండాల అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యం, దుబ్బాక ఎమ్మెల్యే

చేగుంట,ఏప్రిల్,28,మెదక్ టుడే న్యూస్:దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చేగుంట మండలం కొత్త వాల్య తండాలో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తండాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే కాకుండా, వాటిని సర్వతోముఖాభివృద్ధి చేయడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే గ్రామస్తులతో ఆత్మీయంగా



ముచ్చటించారు. తండాలో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రామంలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తండాలకు గ్రామ పంచాయతీ హోదా దక్కిందని, అప్పటి నుండి గ్రామీణ ప్రాంతాల పురోగతికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన ద్వారానే గ్రామాల రూపురేఖలు మారుతాయని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజాప్రతినిధుల బాధ్యత అని, తండా అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేగుంటలో బాల్య వివాహాలపై గర్జించిన మానవహారం

### 1098కి ఫోన్ చేయాలని ఎంపీడీవో చిన్నారెడ్డి పిలుపు

చేగుంట,ఏప్రిల్,28,మెదక్ టుడే న్యూస్:చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వేదికగా సోమవారం 'బాల్య వివాహాల నిర్మూలన', బాలల సంరక్షణ లక్ష్యంగా భారీ మానవహారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంపీడీవో టి. చిన్నారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేగుంట పాలకవర్గం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,కిశోర బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎంపీడీవో టి. చిన్నారెడ్డి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇది బాలల సంరక్షణ చట్టాలకు




విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, లేదా బాలలు ఇబ్బందుల్లో ఉన్నట్లు గమనించినా వెంటనే 1098 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామంలో బాలల హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని, ఇది బాలికల ఎదుగుదలకు ఆటంకమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీవో దుర్గయ్య మాట్లాడుతూ బాలల సంరక్షణలో భాగంగా పిల్లలను బడికి పంపాలని, వారు విద్యకు దూరమైతే వారి భవిష్యత్తు అంధకారమవుతుందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.చివరగా ఎంపీడీఓ మాట్లాడుతూ బాల్య వివాహాలతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా, బాలల సంరక్షణను ప్రాధాన్యతగా తీసుకుని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి, సర్పంచ్ స్రవంతి సతీష్,ఉప సర్పంచ్ రఫీ, ఎంఆర్ఓ,ఐకెపి ఏపిఎం, ఇజిఎస్ ఏపిఓ, హౌసింగ్ ఎఇ, హెల్త్ సూపర్వైజర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు, ఐకెపి సీసీలు, చేగుంట జిపి సిబ్బంది విఓఏ లు, అంగన్వాడీ టీచర్లు మరియు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ గ్రామంలో విషాద ఛాయలు

చేగుంట,ఏప్రిల్,28,మెదక్ టుడే:చేగుంట మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన గట్టు శ్రీదేవి భర్త శ్రీనివాసచార్యులు వయసు 58 సం.లు, వృత్తి గృహిణి గారు నిన్న రాత్రి తన గ్రామములోని కిరాణా షాపుకు వెళ్లి రామాయంపేట- గజ్వేల్ రోడ్డు దాటుతుండగా అదే సమయంలో రాయపోలు వైపు నుండి రామాయంపేట వైపు కు వెళుతున్న బైక్ నడుపుతున్న వ్యక్తి తన బైకును



అతివేగముగా జాగ్రత్తగా నడిపి టక్కరి ఇవ్వగా శ్రీదేవికి తలకు బలమైన రక్త గాయమై అక్కడికక్కడే మరణించినది ఇట్టి విషయములో మృతురాలి భర్త గట్టు శ్రీనివాసచార్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.